క్లుప్తంగా

బీమా క్లెయిమ్ అందజేత



వరంగల్ : వరంగల్ బ్రాంచ్‌లో ఎల్ఐసీ ఎస్‌బీఐ లైఫ్ పాలసీ తీసుకున్న గుగులోత్ వెంకటరామ్ అనారోగ్యంతో మృతి చెందగా అట్టి క్లెయిమ్ రూ.37 లక్షల చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు బ్రాంచి డివిజనల్ మేనేజర్ అనిల్‌కుమార్, సీనియర్ టెరిటరీ మేనేజర్ పల్లపు వెంకన్న అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వ్యక్తి భౌతికంగా లేనప్పటికీ ఆర్థికంగా ఆ కుటుంబానికి ఎస్‌బీఐ లైఫ్ బీమా ద్వారా ఆర్థిక భరోసా అందించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసీ మిత్ర బృందం పాల్గొన్నారు.

దామోదర్‌కు కీర్తిపురస్కారం



హన్మకొండ కల్చరల్ : హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం ప్రతి ఏడాది వివిధ రంగాల్లో విశేషకృషి చేసిన వారికి కీర్తి పురస్కారాలతో సత్కరిస్తుంది. పర్వతగిరి మండలంలోని గోపనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మేకిరి దామోదర్ కీర్తిపురస్కారానికి ఎంపికయ్యాడు. 25 ఏళ్లగా విద్యారంగంలో విశేష కృషి చేస్తునే 20 రచనా వ్యాసంగంలో రాణిస్తున్నారు. సర్పంచ్ పంజ మహేష్, ఉప సర్పంచ్ సూర ఆశోక్, ఎంపీటీసీ పూర రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ఉపాధ్యాయులు, దామోదర్‌కు అభినందనలు తెలిపారు.

కమిషనర్‌ను కలిసిన ట్రాఫిక్ ఏసీపీ



వరంగల్ అర్బన్ : గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను మంగళవారం సాయంత్రం బల్దియా కార్యాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)గా బాధ్యతలు స్వీకరించిన ఎం.భోజరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ట్రాఫిక్ ఈఈ పి.వెంకన్న, ఎస్సై రణధీర్ రెడ్డి ఉన్నారు.

బ్రహ్మకుమారీలకు సన్మానం



కాజీపేట రూరల్ : స్థానిక డీజిల్‌కాలనీలోని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో సోమవారం రాత్రి 10 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో కాజీపేట శాఖ నిర్వాహకురాలు శ్రీదేవి, మీనాక్షి, లక్ష్మి, సుప్రియ, సురేఖ, బిందు, దేవయాని, నర్సింహులు, శ్రీనివాస్‌ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ రవ్వ గీత, సాంబమూర్తి, వాసవి కపుల్స్ అనిత, వాసవి కమిటీ సభ్యులు సన్మానించారు. జూలై 30న సిద్దిపేటలో ప్రారంభమై కాజీపేటకు చేరుకున్న బ్రహ్మకుమారీస్ ఉమెన్స్ వింగ్ ర్యాలీ మహిళలకు శ్రీదేవి స్వాగతం పలికారు.

సమ్మెకు సిద్ధం కావాలి

కేయూ క్యాంపస్: తెలంగాణ యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లు సమ్మెకు సిద్ధం కావాలని యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.రామేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం గుగూల్‌మీట్ ద్వారా ఆన్‌లైన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ రాజేష్‌కన్నా, బాధ్యులు పల్లా రేష్మారెడ్డి, దశరథం, చందులాల్, వెంకటేష్, సోమేష్, ఆధిత్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



విద్యారణ్యపురి: మేరా మట్టి మేరా దేశ్‌లో భాగమై వీరంకివందన్ కార్యక్రమంలో భాగంగా ఎయిర్‌వింగ్ శాఖలో సైన్యాధికారిగా పనిచేసిన ఉద్యోగ విరమణ పొందిన ఆర్ నారాయణరెడ్డిని మంగళవారం హనుమకొండలోని కేడీసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-3 బృందం ఘనంగా సన్మానించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నారాయణరెడ్డి తన అనుభవాలను దేశసేవకు గల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం కార్యదర్శి డాక్టర్ కె సోమిరెడ్డి, కేడీసీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వినోదరావు, ఎం.రాంబాబు, మల్లయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

యాదవుల ఆర్థికాభివృద్ధికి చేయూత

- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



కాజీపేట అర్బన్ : లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

కాజీపేట అర్బన్ : యాదవుల ఆర్థికాభివృద్ధికి, జీవనోపాధికి చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. మండలంలోని రాంపేటలో మంగళవారం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన గొల్ల, కురుమ లబ్ధిదారులకు 12 యూనిట్ల గొర్రెలను జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. రెండో విడతలో మిగతా 50 శాతం మంది లబ్ధిదారులకు గొర్రెలను అందజేస్తున్నామని తెలిపారు. గొర్రెల పెంపకందార్లు పశు వైద్య సిబ్బంది సూచనలను పాటిస్తూ గొర్రెల ఉత్పత్తితో ప్రగతి సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ వెంకటనారాయణ, ఏడీ శ్రీనివాస్, పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ శ్రీలేఖ, కుమారస్వామి పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

హసన్‌పర్తి: ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కు రజిత, దివ్యారాణి, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, జంగాకుమార్, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, రవీందర్, రజనీకుమార్ ఉన్నారు.

డెయిరీ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

- మా శ్రమకు తగిన గుర్తింపు లేదు
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన



వినతిపత్రం అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

హన్మకొండ చౌరస్తా : దాదాపు పది నుంచి పదిహేనేళ్లగా డెయిరీ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నా మా శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని విజయ డెయిరీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండలోని అలంకార్ సమీపంలోని విజయ డెయిరీ ఆవరణలో వరంగల్ డెయిరీ పరిధిలోని ఏడు బీఎంసీయూలో పనిచేస్తున్న 45 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది వ్యక్తిగత విషయాల్లో డెయిరీ అధికారులు తలదూర్చి, మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తొలగించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై విచారణ జరిపి తిరిగి తీసుకోవాలని కోరారు. అనంతరం డెయిరీ జేఎం సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయం డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ జీ.ప్రదీప్‌కుమార్ ను వివరణ కోరగా తాను అత్యవసర పని నిమిత్తం హైదరాబాద్‌లోని హెడ్ ఆఫీసుకు వచ్చానని తెలిపారు. తనకు ముందస్తు సమాచారం గానీ, తన అనుమతి లేకుండానే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సమావేశం అయినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ప్రదీప్ తెలిపారు. కార్యక్రమంలో టి.సుమన్, బి.సునీల్, జీ.భగత్, ఎన్.పరశురా ములు, బి. వెంకటనారాయణ, శ్రీనివాస్, క్రిష్ణమూర్తి, అనిల్, తిరుపతి, చక్రపాణి, నరేష్, సరిత, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



అశోకా జంక్షన్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థులు

విద్యారణ్యపురి : పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలోని అశోక జంక్షన్‌లో విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలాది కోట్లరూపాయల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్నారని వారికి స్కాలర్‌షిప్‌లు రాకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ బాధ్యులు శివకుమార్, ఉల్లేరావు, బన్నీ, శ్రావణ్, రజనీ, చందు, సిద్దూ, హరీష్, నరేష్, సురేష్, శీను, రమేష్, వంశీ, వర్షన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

హన్మకొండ: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ బీసీ జేఏసీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తొగరు రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మను తెలంగాణ బీసీ జేఏసీ నాయకులు కలిసి బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో టీబీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు పొన్నం వెంకటేశ్వర్లు, రమేష్, నరేష్, సునీల్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'మైనంపల్లి'పై చర్యలు తీసుకోవాలి



హనుమంతరావు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బేడ బుడిగ సంఘం నాయకులు

హన్మకొండ: రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బేడబుడిగ జంగాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని తెలంగాణ అమరవీరుల స్తూపం కూడలిలో మంత్రి హరీష్‌రావుపై నోరు పారేసుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి దిష్టిబొమ్మను సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలు చాలా దిగ్భ్రాంతికి గురి చేశాయన్నారు. కార్యక్రమంలో బేడ బుడిగ జంగాల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చింతల రంగనాథ్, నాయకులు మోటెం బాలకృష్ణ, చింతల సంపత్, గంధం శ్రీనివాస్, కడమంచి రాములు, రమేష్, చంద్రయ్య, నాగార్జున, హరిభూషణ్, శివప్రసాద్, అశోక్, శ్రీను పాల్గొన్నారు.

దాస్యానికి అభినందనల వెల్లువ



హన్మకొండ అర్బన్ : చీఫ్ విప్ వినయ్‌భాస్కర్‌ను సన్మానిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను ప్రకటించడంతో అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాస్యం వినయ్‌భాస్కర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

హన్మకొండ అర్బన్ : నగరంలోని కలెక్టరేట్‌లోని టీఎన్జీవోస్ భవన్‌ను రాష్ట్ర చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మంగళవారం సందర్శించిన సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నాయకులు చీఫ్ విప్‌ను శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, సహ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి రాజేష్, శ్యామ్‌సుందర్, రాము నాయక్, మొయిజ్, లక్ష్మీప్రసాద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ చౌరస్తా: ఎమ్మెల్యే అభ్యర్థిగా దాస్యం వినయ్‌భాస్కర్‌కు అవకాశం కల్పించడంపై బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం వినయ్‌భాస్కర్‌ను కలిసి శాలువ, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ 4వడివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కంజర్ల మనోజ్, నాయకులు మనోహర్, జయపాల్, రఘువీర్, భాగ్య, ఉదయానా, లక్ష్మీ, రాణి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌ను మంగళవారం కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. తేజోమాయి మాల కుల సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు మర్యాల కృష్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శాలువ కప్పి సన్మానించారు.మైసారపు సిరిల్ లారెన్స్, మైలారపు శంకర్, సాంబయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సీఎం ప్రకటన సరికాదు

నయీంనగర్ : జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్‌లో ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు ఇస్తున్న మీడియా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇచ్చేది లేదని ప్రకటించడం మాత్రం సరి కాదని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజే యూ) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. మీడియాలో అవాస్తవ కథనాలు వస్తే వివరణ ఇవ్వడం, ఖండించడం, కాదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి హక్కు ఉంటుందన్నారు. మీడియా సంస్థల ఎడిటోరియల్ పా లసీకి జర్నలిస్టులను జవాబుదారీ చేయడం అసంబద్ధమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం, సీఎం అందరినీ సమదృష్టితో చూసినప్పుడే గౌరవంగా, హుందాగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

నాగేశ్వరస్వామికి భక్తుల ప్రత్యేక పూజలు



ఖిలావరంగల్ : పూజలు చేస్తున్న భక్తులు

ఖిలా వరంగల్: శ్రావణ మాసం సందర్భంగా మంగళవారం వరంగల్-ఉర్సు సుభాష్‌నగర్‌లోని శ్రీనాగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ఈఓ ఆర్ కమల, ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీరామ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని పుట్టలో పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు. దర్శించుకున్న వారిలో కార్పొరేటర్ పోశాల పద్మ, స్వామి, సొసైటీ కేడల జనార్ధన్, కర్రె కుమార్, భక్తులు ఉన్నారు.

అభయాంజనేయస్వామికి...

వరంగల్ శంభునిపేట విశ్వనాథకాలనీలోని శ్రీఅభయాంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ పూజారి జాగుర్ల పూడి కోటయ్యశర్మ, ఆలయ చైర్మన్ కర్నే రవీందర్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

రేణుకా ఎల్లమ్మ తల్లికి..

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి రేణుక ఎల్లమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక అలంకరణ పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు, కుంకుమలు కలిపిన నది జలాలతో అభిషేకాలు నిర్వహించారు. రంగురంగుల చీరెలతో అమ్మవారి మూలవిరాట్‌ను సుందరంగా అలంకరించారు. పలువురు మహిళలు ఎల్లమ్మకు బోనాలు, ఒడి బియ్యం సమర్పించుకున్నారు.

మెట్టుగుట్టపై లక్ష బిల్వార్చన

మడికొండ: మడికొండలోని శ్రీ మెట్టురామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారికి శాంతి మహోత్సవాలను నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ మంత్రోచ్ఛవాల మధ్య వైభవంగా నిర్వహించారు. స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం యాగశాలలో రుద్రహోమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణధికారి కే.శేషుభారతి, చైర్మన్ దువ్వ నవీన్, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణ పాటించాలి



మాట్లాడుతున్న సీఐ కరుణాకర్

విద్యారణ్యపురి: విద్యార్థులు చెడుమార్గాలకు వెళ్లకుండా క్రమశిక్షణతో ఉండి తమ సహచర విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని సీఐ కరుణాకర్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎడ్యుకేషన్ కళాశాలలో ప్రిన్సిపాల్ ధర్మేంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు యాంటి ర్యాగింగ్, మత్తుపదార్థాలు మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అధ్యాపకుల సూచనలను పాటిస్తూ భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తూ తమ ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై సందీప్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

మామునూరు: బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వర్ధన్నపేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాయుడుపెట్రోల్ బంక్ సమీపంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, 43వ డివిజన్ మల్లాడి రామ్‌రెడ్డి, రవికిరణ్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

కాజీపేట: రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం యువత అంకిత భావంతో కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. 62వ డివిజన్‌కు చెందిన పలువురు కార్యకర్తలు మంగళవారం వివిధ పార్టీలకు రాజీనామా చేసి రాగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, భగవాన్ దాస్ ఉపాధ్యాయ, జిల్లా అధికార ప్రతినిధి ఎండి చాంద్ పాషా, సుంచు ప్రశాంత్, విజయ్, చిరంజీవి పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



కాశిబుగ్గ/హన్మకొండ: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి పుల్ల రమేష్ ఆధ్వర్యంలో 18వ డివిజన్‌లో, అమృత థియేటర్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ వస్కులబాబు, మాజీ కార్పొరేటర్లు కుందారపు రాజేందర్, సదానందం, అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కరాటే ప్రభాకర్, బెడిద వీరన్నలు పాల్గొని కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిరంజీవి, రామ్‌చరణ్ అభిమాన సంఘాల నాయకులు అభిమానులు అనిల్, శంకర్, శ్రీను, మొగిలి, శివ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల సంబురాలు



ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌కు రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా మంగళవారం వరంగల్ రైల్వేగేట్ ప్రాంతంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు సంబురాలు చేసుకున్నారు. ఎస్ఆర్ఆర్ తోట, శంభునిపేటలో ముస్లిం, మైనార్టీ నేత ఎంఏ జబ్బార్, శివనగర్‌లో మాజీ కార్పొరేటర్ కె.కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో హసన్ ఆలీ, హైమద్‌ఖాన్, దస్తగిరి, వాహిద్, సాధిక్, మాషూక్, దస్తగిరి, షరీఫ్, కాసం రాజు, దూకుడు, సోమయ్య, తుంగ నర్సింగం, శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో..

హన్మకొండ: బీఆర్ఎస్ అభ్యర్థులుగా దాస్యం వినయ్ బాస్కర్, అరూరి రమేష్‌లను పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా హనుమకొండ హనుమాన్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, మనోహర్, కుమార్‌రెడ్డి, చిర్ర శ్రవణ్, రాజ్ కుమార్, వెంకటేష్, రవీందర్, కృష్ణమూర్తి, రవికిరణ్, రాజేందర్ పాల్గొన్నారు.

నేడు చండీ హోమం

వరంగల్: భారతదేశం ప్రతిష్టాత్మకంగా ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతం కావాలని కోరుతూ బుధవారం ములుగురోడ్డు సమీపంలోని సప్తగురుధామంలో శ్రీచండి సప్త శతి చండీ హోమం నిర్వహిస్తున్నట్లు శివానందగురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ తెలిపారు. మంగళవారం గురుధామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చండీహోమం గురుధామంలో బుధవారం ఉదయం 7-45 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. హోమం అనంతరం భోజనం ఏర్పాటు చేసినట్లు ట్రస్టీలు సాయినారాయణ, సోమ రామయ్య, ఉమాశంకర్, సదాశివుడులు తెలిపారు,

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

కాజీపేట: నగరంలోని బృందావన్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చీఫ్ విప్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తానని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. 62వ డివిజన్ రహమత్‌నగర్ కాలనీలోని బీఆర్ఎస్ ఆఫీస్‌లో మంగళవారం కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

వరంగల్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం కమిషనర్ బల్దియా ప్రధాన కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు.

ఆటోలు నిలిపేందుకు అనుమతించాలి



కాశిబుగ్గ: వరంగల్ రైల్వేస్టేషన్ ఆవరణలోని ఆటో స్టాండ్‌లో ఆటోలను నిలిపేందుకు అనుమతి ఇవ్వాలని ఓరుగల్లు ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సిరిసిల్ల రమేష్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని డీఆర్ఎం భరతేష్‌కుమార్ జైన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రైల్వే జెడ్ఆర్‌యుసీ సభ్యులు చింతాకుల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణమూర్తికి అశ్రునివాళి



హన్మకొండ కల్చరల్ : వరంగల్‌కు చెందిన ప్రముఖ కవి, రచయిత, అభ్యుదయవాది గజ్జల దక్షిణమూర్తి(73) మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో మరణించారు. దక్షిణమూర్తి (జీడీ) రాసిన పలు కవితలు, వ్యాసాలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. జీడీ మరణంపై జిల్లా కవులు, రచయితలు, హనుమకొండ మిత్రమండలి, తెలంగాణ రచయితల సంఘం, వరంగల్ రచయితల సంఘం సభ్యులు నివాళులర్పించారు. డాక్టర్ అంపశయ్య నవీన్, నాగిళ్ల రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి పొట్లపల్లి శ్రీనివాసరావు, జితేందర్, మహేందర్ తదితరులు సంతాపం తెలిపారు.

ముస్తాబవుతున్న పోచమ్మతల్లి ఆలయాలు

కాజీపేట: పట్టణంలోని పోచమ్మ తల్లి ఆలయాలు ముస్తాబవుతున్నాయి. శ్రావణ మాసంలో బోనాలు చేయడం అనవాయితీ. బుధవారం, ఆదివారాల్లో పోచమ్మకు ఊరువాడంత కదిలి బోనాలు చేయడం, జంతుబలులను ఇవ్వడం ఆనవాయితీ. గ్రామీణ ప్రాంతాల్లో ఊరు పోలి మేరల్లో, పట్టణంలో వాడవాడల్లో పోచమ్మతల్లి ఆలయాలు భక్తులచే నిర్మించబడ్డాయి.

హింసల నియంత్రణకు 'సఖి' కేంద్రాలు



వరంగల్: సమాజంలోని మహిళలు, బాలికలు అనేక హింసలకు గురికాకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సఖీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని సఖి కేంద్ర నిర్వాహకురాలు వల్లే శ్రీలత అన్నారు. మంగళవారం సుందరయ్య నగర్‌లోని జెడ్పీఎస్ఎస్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పోస్కో యాక్ట్-2012 లీగల్ కౌన్సిలర్ శోభారాణి మాట్లాడుతూ మహిళలు, బాలికలు అత్యవసర పరిస్థితిలో చైల్డ్‌లైన్ నెంబర్ 1098కి కాల్ చేస్తే వెంటనే సహాయం అందిస్తారని తెలిపారు. అనంతరం టోల్‌ఫ్రీ నంబర్స్ 100, 181పై అవగాహనా కల్పించారు. ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టికెట్ కోసం దరఖాస్తు

కాజీపేట: గాంధీ భవనంలో టీపీసీసీ ఎలక్షన్ కమిటీకి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా జంగా రాఘవరెడ్డి దరఖాస్తు సమర్పించారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి వెళ్లి దరఖాస్తు చేశారు. అనంతరం మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహాలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ యన వెంట కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ, టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలీ, నాయకులు విజయ్ కుమార్, కుమార్‌యాదవ్, కోటేశ్వర్ ఉన్నారు.

పీఆర్‌సీ నియమించాలి



మాట్లాడుతున్న కడారి భోగేశ్వర్

విద్యారణ్యపురి: పీఆర్‌సీ వెంటనే నియమించాలని, మధ్యంతర భృతిని ప్రకటించాలని, ఎయిడెడ్ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి కడారి భోగేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాలో వివిధ పాఠశాలల్లో పర్యటించిన సదర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వపాఠశాలల్లోని ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, ఉపాధ్యక్షుడు జె.స్వామి, ఏకె తన్వీర్, వ.సోమేశ్వర్‌రావు, యూ అశోక్, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.